ChimataMusic.com

# నింగీ నేల ఒకటాయెలే..

**చిత్రం: పూజ (1975)**

**పాడినవారు: S P బాలు, వాణీజయరాం**

**గీతరచయిత: దాశరథి**

**సంగీతం: రాజన్-నాగేంద్ర**

---

**పల్లవి:**

నింగీ నేల ఒకటాయెలే..

మమతలూ వలపులూ పూలై విరిసెలే..

మమతలూ వలపులూ పూలై విరిసెలే॥

నింగీ నేల.. లాలలాల.. ఒకటాయెలే॥

**చరణం 1:**

ఓహోహో.. ఇన్నాళ్ళ ఎడబాటు నేడే తీరెలే..

నావెంట నీవుంటె ఎంతో హాయిలే..

అహహ లాలలా..

అహహ లలలలలా..

హృదయాలు జత చేరి ఊగే వేళలో..

దూరాలు భారాలు లేనేలేవులే..

నీవే నేనులే.. నేనే నీవులే॥

లలలలా... లల్లా..

లాలల.. లాలల.. లలలలలలా

నింగీ నేల ఒకటాయెలే!!

**చరణం 2:**

ఆహాహా..

రేయైన పగలైన నీపై ధ్యానము..

పలికింది నాలోన వీణా గానము..

అహాహా లాలలా..

అహాహా లలలలలలా..

అధరాల కదిలింది నీదే నామము..

కనులందు మెదిలింది నీదే రూపము..

నీదే రూపము.. నీదే రూపము!!

లలలలా.. లల్లా..

లాలల.. లాలల.. లలలలలలా

నింగీ నేల ఒకటాయెలే..

మమతలూ వలపులూ పూలై విరిసెలే!!